www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 2 సెప్టెంబర్ 2025

కాకినాడలో విలీనం కోసం వినతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

వినతిపత్రం ఇస్తున్న ప్రజాప్రతినిధులు

రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌ను ఎంపిపి అంబటి భవాని కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. తమ ప్రాంత ప్రజలు కలెక్టరేట్‌కు రావాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని, గోదావరి వరదల సమయంలో పరిస్థితి దారుణంగా ఉంటుందని కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో కె.గంగవరం ఎంపిపి పంపన నాగమణి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, జడ్‌పిటిసి సభ్యులు, మహిళా విభాగం నాయకులు ఎల్లమిల్లి సతీష్‌కుమారి, పిల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వరద గండమే..!

- -బలహీనంగా ఏటిగట్లు
- -వైసిపి పాలనలోనూ నిర్లక్ష్యమే
- -రూ.45 కోట్ల ప్రతిపాదనలు బుట్టదాఖలు
- -గోదావరి ప్రవాహంతో మళ్లీ అగచాట్లు
- -ఆశలన్నీ కూటమి సర్కార్‌పైనే..

రాజోలులో వరదకు ఇసుక బస్తాలు వేస్తున్న స్థానికులు(ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - రాజోలు

పి.గన్నవరం డొక్కా సీతమ్మ అక్విడక్టుకు దిగువన ఉన్న నాలుగు గ్రామాలైన మామిడికుదురు, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాలను రాజోలు దీవిగా పిలుస్తారు. ఈ దీవికి రక్షణ కవచంలా వశిష్ఠ ఎడమ, వైనతేయ కుడి ఏటిగట్లు ఉన్నాయి. 1986 ఆగస్టు 16న వచ్చిన అత్యంత ఉధృతి వరదకు పి.గన్నవరం మండలం నాగుల్లంక గ్రామం వద్ద, 2006 ఆగస్టు వరదలకు మొండెపులంకవద్ద వశిష్ఠ ఎడమ ఏటిగట్టుకు భారీగండ్లు పడటంతో రాజోలు దీవి ముంపుబారిన పడింది. ఈ రెండుసార్లు వశిష్ఠ ఎడమ ఏటిగట్టుకు గండ్లు పడినప్పుడు వరదనీరు పోటెత్తి రాజోలు దీవి ముంపులో చిక్కుకుని ప్రజలు అవస్థలు పడ్డారు. ఇలాంటి చేదు అనుభవాలు హెచ్చరిస్తున్నా నేటికీ కొన్నిచోట్ల ఏటిగట్లను పటిష్టపరచకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.

తక్షణం చేపట్టాల్సిన పనులు

పి.గన్నవరం అక్విడక్టు నుంచి అంతర్వేది వరకు సుమారు 40 కిలోమీటర్ల ఏటిగట్టులో 18 కిలోమీటర్లు నేటికీ పటిష్ట పర్చలేదు. కోర్టు కేసులు, ఆక్రమణలు తొలగించకపోవటంతో అప్పట్లో ఈ పరిస్థితి నెలకొని నేటికీ ఆ ప్రదేశాలవద్ద ఏటిగట్లు బలహీనంగా ఉన్నాయి. లంకలగన్నవరం, నాగుల్లంక, తాటిపాక, సోంపల్లి, పొదలాడ, రాజోలు, రామరాజులంక, టేకిశెట్టిపాలెం, సఖినేటిపల్లి, రామేశ్వరం, గుడిమూల ప్రాంతాల్లో పటిష్ట పర్చాల్సిన అవసరం ఉంది. వైనతేయ కుడి ఏటిగట్టు నాగుల్లంక, మానేపల్లి, అప్పనపల్లి, పాశర్లపూడి,, పాశర్లపూడిలంక, ఆదుర్రు ఇలా మొత్తం రెండు కిలోమీటర్ల మేర ఆయా ప్రాంతాల్లో ఏటి గట్టును ఆధునికీకరించాల్సిన అవసరం ఉంది. 2006 ఆగస్టు 6 నాటి ఉధృత వరదలకు మొండెపులంకవద్ద వశిష్ఠ ఎడమ ఏటిగట్టుకు గండి పడింది. అప్పట్లో దీనిని 1986 వరదల స్థాయికి ఎత్తుచేశారు. ఇలా ఎత్తు చేసినప్పటికి ఇక్కడ గట్టుకు ఎడమ వైపున నావిగేషన్ కెనాల్ ఉండడంతో సుమారు 100 మీటర్ల మేర గట్టు ఎనిమిదేళ్ల క్రితమే జారి పోయింది. ఇక్కడ శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలంటే రిటైనింగ్ వాల్ నిర్మించాలి. దీనికి సుమారు రూ.2 కోట్లు నిధులు కావాలి. వైసిపి ప్రభుత్వంలో పంపిన రూ.45కోట్ల పనుల్లో ఈ పనిని కూడా చేర్చారు. నిధులు మంజూరు చేయకపోవటంతో బలహీన ఏటిగట్లు అలాగే ఉన్నాయి

మూడేళ్లుగా మారని తీరు

గత ఏడాది వరదలు సృష్టించిన భయానక పరిస్థితులు మర్చిపోకుండానే మరలా గోదావరిలో ఎగువ నుంచి వరద నీరు వచ్చి చేరడంతో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు బిక్కు, బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. 2022 సంవత్సరంలో వచ్చిన వరదలు గత 30 ఏళ్లలో ఎప్పుడూ చూడలేదని వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అంటున్నారు. కోనసీమలో ఏటిగట్టు బలహీనంగా ఉన్న 19 చోట్ల ఎక్కడో ఒక చోట గండి పోతుందని ప్రజలు ఆందోళన చెందారు. అయితే ఎక్కడా గండి పడకపోయినా చాలా చోట్ల ఏటిగట్ల పైనుంచి వరద నీరు పొంగి పోర్లింది. రాజోలు మేకలపాలెం, నున్న వారి బాడవ, తాటిపాక మఠంలో ఏటిగట్టుకు సమాంతరంగా నీరు చేరి గట్టుపై నుంచి ప్రవహించడంతో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసు, రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, యువకులు ప్రాణాలకు తెగించి రాత్రింబవళ్ళు ఏటిగట్టు పైనే ఉండి కిలోమీట్ల మేర ఇసుక, సిమ్మెంట్ బస్తాలు వేసి రాజోలు దీవిని కాపాడ గలిగారు. వశిష్ట, గౌతమి నదీ పరివాహక ప్రాంతాలైన మామిడికుదురు మండలం అప్పనపల్లి, బి. దొడ్డవరం ప్రాంతాలకు వెళ్లే కాజ్ వేపై అడుగున్నర ఎత్తులో వరద నీరు చేరడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. పి. గన్నవరం, కాట్రేనికోన, రావులపాలెం, ఆత్రేయపురం, నాగులంక, చాకలిపాలెం, మలికిపురం, సఖినేటిపల్లి, ప్రాంతాల్లో అత్యంత ప్రమాదకర పరిస్థితి నెలకొంది. నెమ్మదిగా గోదావరి శాంతించడంతో కోనసీమ ప్రాంత ప్రజలు వరదల నుంచి బయటపడ్డారు.

హామీ మరిచిన జగన్

2022 జులై నెలలో గోదావరినదికి ఉధృత వరదలొచ్చినపుడు రాజోలు వద్ద వరదనీరు వశిష్ఠ ఎడమ ఏటిగట్టు మీదకు చేరింది. ఆ సమయంలో హెడ్‌వర్క్స్ ఇంజినీరింగ్ అధికారులు ఇసుకబస్తాలు వేసి తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టారు. అప్పటి సిఎం జగన్ వచ్చి తక్షణమే ఏటిగట్లు అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో బలహీనంగా ఉన్న ఏటిగట్లను గుర్తించి హెడ్‌వర్క్స్ ఇంజనీరింగ్ అధికారులు వైసిపి ప్రభుత్వానికి రూ.45 కోట్లతో ప్రతిపాదనలు పంపినా అవి బుట్టదాఖలయ్యాయి.

నిధులు మంజూరు కాలేదు

రాజోలు దీవిలో వశిష్ఠ ఎడమ, వైనతేయ కుడి ఏటిగట్లకు సంబంధించి బలహీన ప్రదేశాలను గుర్తించి మూడేళ్లక్రితమే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. 2022లో వచ్చిన వరదలకు రూ.45 కోట్ల నిధులు కావాలని మళ్లీ ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూకాలేదు. నిధొలొస్తే పనులు చేసేందుకు వీలుంటుంది. ప్రస్తుతం మరోసారి పతిపాదనలు పంపించాం. కానీ నిధులు మంజులు కాలేదు.

-టివిఎల్ఎన్.మూర్తి, ఎఇఇ హెడ్‌వర్క్స్, రాజోలు

సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక సంఘం నాయకులు

'సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

ప్రజాశక్తి - అమలాపురం

కొబ్బరి ఒలుపు, దింపు కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో కొబ్బరి ఒలుపు, దింపు ఇతర అనుబంధ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం కె.సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్, కార్యదర్శి నూకల బలరాం పాల్గొని కొబ్బరి కార్మికులు ఎదుర్కొటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కొబ్బరి ఒలుపు, దింపు ఇతర అనుబంధ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బొక్కా వణువులు మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి పంటకు గుర్తింపు ఉందన్నారు. కానీ ఆ పంటలో పనిచేస్తున్న కొబ్బరి కార్మికులకు గుర్తింపు లేకపోవడం బాధాకరం అన్నారు. కొబ్బరి ఒలుపు, దింపు కార్మికుల వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నప్పటికీ వారిని పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన కొబ్బరి కార్మికులను పట్టించుకోవడంలేదని విమర్శించారు. కొబ్బరి కార్మికులు సమస్యలపై కార్యచరణ తీసుకుని దశల వారి పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ నెల రెండో వారంలో కార్మిక శాఖ మంత్రి సుభాష్‌ని కలుస్తామని, నెలాఖరులో కలెక్టర్ కార్యాలయ వద్ద ధర్నా చేస్తామన్నారు. అవసరమైతే చలో విజయవాడ పిలుపునిస్తామని తెలిపారు. కొబ్బరి కార్మికులు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేరళలో కొబ్బరి కార్మికులు సంక్షేమ బోర్డు ఉందని, అదేరీతిలో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదే శీనుబాబు, తరెట్ల సత్యనారాయణ, నేదునూరు లోవరాజు, వనచర్ల శ్రీనివాసరావు, నల్ల బుజ్జి, డి.ఏడుకొండలు, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి'

ప్రజాశక్తి - మామిడికుదురు

గర్భిణీతో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ దుర్గారావుదొర

వరద ప్రభావిత ప్రాంతాల్లోని గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిఎంహెచ్ఒ దుర్గారావు దొర ఆదేశించారు. సోమవారం వరద ప్రభావిత ప్రాంతమైన పాశర్లపూడి లంక శ్రీరాంపేటలో ఆయన పర్యటించారు. 2 రోజుల్లో డెలివరీ కానున్న కాటాడి ఆదిలక్ష్మికి అవగాహన కల్పించి అమలాపురం ఏరియా హాస్పిటల్‌కి తరలించే ఏర్పాట్లు చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన రెండు వైద్య శిబిరాలను పరిశీలించారు. వరద ప్రాంతాలలో బాధితులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా గర్భిణులను వరద ప్రభావిత ప్రాంతాల నుంచి తరలించాలని ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు డిఎంహెచ్ఒ భరత్‌లక్ష్మి, వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం



రక్తదాతను అభినందిస్తున్న ఎంఎల్ఎలు

ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఎంఎల్ఎలు అయితాబత్తుల ఆనందరావు, గిడ్డి సత్యనారాయణ అన్నారు. సోమవారం గొల్లవిల్లి నిమ్మకాయల చినరాజప్ప కల్యాణ మండపంలో నల్లా ఇంద్రాణి మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు ఆకుల సూర్యనారాయణమూర్తి, చిక్కం సూర్యమోహన్, ఆకుల బుజ్జి ఆధ్వర్యంలో అమలాపురం మెడ్ యునైటెడ్ ఆసుపత్రి వైద్య బృందం వైద్య సేవలు అందించింది. ఈ శిబిరాన్ని ఎంఎల్ఎలు ప్రారంభించారు. ఈ శిబిరంలో పలు విభాగాలకు చెందిన వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎలు, జనసేన నాయకులను జన సైనికులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఇసుకపట్ల జయమణి, వాకపల్లి ఈశ్వరి, చిక్కం పెదబాబు, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, ఆక్వా కల్చర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, సహకార సొసైటీ అధ్యక్షులు మంచెం బాలకృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

అర్జీలకు శాశ్వత పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి - అమలాపురం

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో విచారించి శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో డిఆర్ఒ మాధవి, డ్వామా పీడీ మధుసూదన్, సమగ్ర శిక్ష ఎపిసి జి.మమ్మీలతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 165 అర్జీలు వచ్చాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సుపరి పాలనను ప్రజలకు చేరువచేసే లక్ష్యంతో పిజిఆర్ఎస్‌ను నిర్వహిస్తుందన్నారు. పిజిఆర్ఎస్‌కు వచ్చిన ప్రతీ అర్జీకి సకాలంలో సంతృప్తికర స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలన్నారు. ప్రజా సమ స్యలను నేరుగా వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదును నమోదు చేయవచ్చునన్నారు. 1100 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యను తెలియజేయవచ్చునని అన్నారు. గ్రామ సచివాలయాల సిబ్బంది సహాయంతో ఫిర్యాదులను అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఫిర్యాదు నమోదు చేసిన తర్వాత ఐడి నంబర్ వస్తుందని, అలాగే ఫిర్యాదు స్థితిని తెలుసుకోవడానికి ఐడి నెంబర్ ఉపయోగపడుతుందన్నారు. ఫిర్యాదు నంబర్ లేదా ఆధార్ నంబర్ ఉపయోగించి అర్జీదారు ఇచ్చిన ఫిర్యాదు ఏ దశలో ఉందో తెలుసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఒకసారి అందిన ఫిర్యాదు అదే అంశంపై మరల పునరావృతం కాకుండా సకాలంలో పరిష్కరించాలని, గడువు దాటిన అర్జీలు లేకుండా అప్రమత్తంగా అధికారులు వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిసి పి.కృష్ణమూర్తి డిఎల్‌డిఒ రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పింఛనుదారులకు ఆర్థిక భరోసా

ప్రజాశక్తి - మండపేట



పింఛన్‌ను అందిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

కూటమి ప్రభుత్వ పాలనలో పింఛన్‌దారులకు ఆర్థిక భరోసా వచ్చిందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణంలో పలువురికి కొత్తగా వచ్చిన పింఛన్లను ఆయన అందజేశారు. 20వ వార్డులో డయాలసిస్ బాధితునికి రూ.10 వేలు పింఛన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పింఛను లబ్ధిదారులకు ఆర్థిక భరోసా లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టివి.రంగారావు, కౌన్సిలర్ కాళ్ళకూరి స్వరాజ్యభవాని, టిడిపి నాయకులు కాళ్ళకూరి శ్రీను, శెట్టి రవి, తదితరులు పాల్గొన్నారు.

ముఖద్వారం పనుల పరిశీలిన

ప్రజాశక్తి - ఆత్రేయపురం

రావులపాలెం కళా వెంకట్రావు సెంటర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి ముఖ ద్వారా పనులను సోమవారం ఆలయ డిసి నల్లం సూర్యచక్రధర్‌రావు పరిశీలించారు. త్వరితగతిన ముఖద్వారం నిర్మాణ పనులు పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. అలాగే వాడపల్లి వెంకటేశ్వర స్వామిని వృద్ధులు, వికలాంగులు, గర్భిణులు దర్శించుకునేందుకు దాత సమకూర్చిన ఎలక్ట్రికల్ వాహనాల ద్వారా పార్కింగ్, దుర్గమ్మ గుడి వద్ద నుంచి యాత్రికులను తరలించేందుకు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

సాంకేతిక పరిజ్ఞానంతోనే విద్యాభివృద్ధి

ప్రజాశక్తి - మండపేట

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఐ కిషోర్

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే విద్యాభివృద్ధి సాధ్యమని రూరల్ ఎస్ఐ కిషోర్ అన్నారు. సోమవారం మండలంలోని తాపేశ్వరం జడ్‌పి హైస్కూల్‌లోఎలక్ట్రానిక్స్ రిటైల్ ల్యాబ్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎంశ్రీలో ఇచ్చిన ఎలక్ట్రానిక్స్, రిటైల్ ల్యాబ్‌లు ఎంతో ఉపయోగకరమన్నారు. విద్యార్థులు వినియోగిం చుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విద్యార్థులకు సైబర్ నేరాలు, బాలల అత్యాచారాలు, తదితర సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ కో-ఆప్టెడ్ మెంబర్ కోరా శివశ్రీ, హెచ్‌ఎం వాకాడ వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థిరంగా గోదావరి వరద

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం, మామిడికుదురు

మామిడికుదురు మండలంలో రోడ్లపై ప్రవహిస్తున్న వరద నీరు

గత రెండు మూడు రోజులుగా ఉధృతంగా ప్రవహిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన గోదావరి వరద ఉధృతి స్థిరంగా కొనసాగుతోంది. దీంతో కపిలేశ్వరపురం నది పరివాహక ప్రాంతాలైన కోరుమిల్లి, తాతపూడి, కపిలేశ్వరపురం గ్రామాలతో పాటు లంక గ్రామాలైన కేదార్లంక, వీధి వారిలంక, నారాయణలంక, అద్దంకివారిలంక, పల్లపులంక, గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. లంక గ్రామాల్లోని అరటి, కంద, బొప్పాయి, కూరగాయ, తదితర పంటలు ముంపు నీటిలో నుంచి బయటపడుతున్నాయి.

వరద నీటిలోనే లంక గ్రామాలు

మామిడికుదురు మండలంలో పలు లంక గ్రామాలు వరద నీటిలోనే ఉన్నాయి. గత రెండు, మూడు రోజులుగా గోదావరి వరద ఉధృతితో లంక గ్రామాల ప్రజలు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. అయితే సోమవారం నాటికి భద్రాచలం వద్ద గోదావరి వరద తగ్గుముఖం పట్టినప్పటికీ మండలంలో పలు లంకగ్రామాలు వరద నీటిలో నానుతున్నాయి. అప్పనపల్లి, బి.దొడ్డవరం, పెదపట్నం లంక గ్రామాలకు వెళ్లే మార్గాలలో కాజ్ వేలపై ఇంకా వరద నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలు ఇబ్బందిగా మారాయి. పల్లవపాలెం, అప్పనపల్లి మొల్లేటి వారి మెరక, ఉచ్చుల వారి పేట, పెదపట్నం, పాశర్లపూడిలంక శివారు శ్రీ రామ్ పేటల చుట్టూ వరద నీటి ప్రవాహం కొనసాగుతుంది.

గణేశ్వరరావుకు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఐ.పోలవరం



గణేశ్వరరావును సత్కరిస్తున్న నిర్వాహకులు

ఉపాధ్యాయ వృత్తిలో గత 28 ఏళ్లుగా ఎందరికో విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు కటకం నాగ గణేశ్వరరావు ఉద్యోగ విరమణ సందర్భంగా ఘన సత్కారాన్ని అందుకున్నారు. సోమవారం స్థానిక జడ్‌పి హైస్కూల్‌లో సత్కార సభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు గణేశ్వరరావు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం గణేశ్వరరావు దంపతులను ఉపాధ్యాయులు, బంధువులు, కుటుంబసభ్యులు, స్నేహితులు ఘనంగా సత్కరించారు. హైస్కూల్ హెచ్‌ఎం వీధి సురేష్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఎన్.కొండారెడ్డి, సొసైటీ అధ్యక్షులు కాకర్లపూడి సత్యవెంకటరాయపరాజు, నాయకులు సాగిరాజు సూరిబాబురాజు, రేవు అప్పలస్వామి, పి.ఏడుకొండలు, యు.వెంకట్రావు, వి.శాస్త్రీ, సూర్య, ఆర్. ఈశ్వరావు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - రామచంద్రపురం

వృద్ధిరాలికి పింఛన్ సొమ్మును అందిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని వెల్ల, జల్లిపేట, కమ్మవారి సావరం, ముచ్చుమిల్లి గ్రామల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 62.95 లక్షల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్‌టిఆర్ భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తిగా మంచానికే పరిమితమైన వికలాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్న క్యాంటీన్‌లను పునరుద్ధరించి కేవలం రూ.5లకే అల్పాహారం, భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన ధాన్యం బకాయి డబ్బు రూ.1674 కోట్లను విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46.85 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి కూటమి ప్రభుత్వంపై విషప్రచారం చేస్తుందని విమర్శంచారు. వైసిపి నేతల విష ప్రచారాన్ని కూటమి పార్టీల శ్రేణులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంత్‌రాయ్, ఎంపిడిఒ జె.రాంబాబు, ఆయా పంచాయతీల సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న 104 వైద్య సిబ్బంది

టిబి నిర్మూలనే లక్ష్యంగా చర్యలు

ప్రజాశక్తి - మామిడికుదురు

2027 నాటికి టిబి వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే విముక్త భారత్ లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని 104 వైద్యాధికారిణి డాక్టర్ లలిత అన్నారు. సోమవారం మండలంలోని పాశర్లపూడిలంకలో టిబి వ్యాధి లక్షణాలు, నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. టిబి నిర్మూలనకు సంబంధించి పోస్టర్‌ను సర్పంచ్ తెలగారెడ్డి సూర్య ప్రకాశరావు, పంచాయతీ కార్యదర్శి డి.సురేష్ అవిష్కరించారు. వ్యాధి లక్షణాలు ఉంటే ప్రభుత్వ వైద్యాధికారులను సంప్రదించాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చక్రధర్, హెల్త్ అసిస్టెంట్ కె.సూర్యనారాయణ, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.1 లక్ష విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం దాత రూ.1 లక్షను విరాళం అందజేశారు. తణుకుకు చెందిన లలితాంబికా ఫార్మటెక్ సర్వీసెస్ అధినేత ఓబిలిశెట్టి రవిచంద్ర బాలబాలాజీ, లీల వెంకట సత్యవాణి దంపతులు, వారి కుటుంబ సభ్యులు ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావును కలిసి విరాళాన్ని అందజేశారు. స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు, చిత్రపటాన్ని ఆయన అందజేశారు.

దూరదృష్టి కలిగిన నాయకుడు చంద్రబాబు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

దూరదష్టి కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అనిఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో గోలకోటి దొరబాబు ఆధ్వర్యంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేసి మూడు దశాబ్దాలు పూర్తి అయినా సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి దురదృష్టితో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చెల్లి అశోక్, దొమ్మేటి రమణ కుమార్, ఎఎంసి ఛైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ, గుద్దటి జమ్మి, గోదసి పుండరీస్, చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపి, యళ్ల ఉదయ్, పిల్లి నాగరాజు, కుంచనపల్లి నారాయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

రైలు ఢీకొని వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు పట్టణంలో బసివిరెడ్డిపేట ఇందిరానగర్ ల మధ్య ఉన్న రైల్వే ట్రాక్ దాటుతూ వందే భారత్ రైలు ఢీకొని వృద్ధురాలు మృతి చెందింది. ఈ ఘటన సోమవారం చోటు చేసుకుంది. మృతురాలు తాడేపల్లిగూడెం మండలం తెలికిచర్లకు చెందిన రేకపల్లి సీతమ్మగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని జిఆర్‌పి ఎస్‌ఐ పి.అప్పారావు తెలిపారు.

పింఛను సొమ్ముతో ఉద్యోగి పరార్

ప్రజాశక్తి - రాజానగరం

పింఛను సొమ్ముతో సచివాలయ ఉద్యోగి పరారయ్యాడు. ఈ ఘటన రంగంపేట మండలం చంద్రేడులో సోమవారం చోటు చేసుకుంది. జుత్తక గణేష్ చంద్రేడు సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతి నెలా పింఛన్ల పంపిణీ విధులనూ గణేష్ నిర్వహిస్తున్నాడు. సెప్టెంబర్ నెలకు సంబంధించిన పింఛను సొమ్ము రూ.2,13,500ను గత నెల 30న గణేష్‌కు అందించారు. సోమవారం లబ్ధిదారులకు ఈ సొమ్మును పంపిణీ చేయాల్సి ఉంది. గణేష్ సోమవారం విధులకు గైర్హాజరయ్యాడు. సెల్‌ఫోన్ సైతం స్విచ్ఛాఫ్ చేశాడు. దీనిపై ఎంపిడిఒ వి.సాయిబాబు విచారణ చేపట్టారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. చంద్రేడు గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.వెంకన్నబాబు ఫిర్యాదు మేరకు పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వెటర్నరీ అసిస్టెంట్ గణేష్‌ను సస్పెండ్ చేసినట్లు ఎంపిడిఒ తెలిపారు. చంద్రేడు గ్రామంలోని పింఛన్లదారులకు ఇబ్బందులు రాకుండా కొత్త పిడిఒని నియమించి పింఛన్లను పంపిణీ చేశారు. గణేష్ గతంలో పని చేసిన పెదపూడి మండలంలో ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు గుర్తించారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిషాలోని నవరంగపూర్ జిల్లాకు చెందిన బైదనాద్ జానీ (17) మండలంలోని ఎకె.మల్లవరం గ్రామానికి చెందిన ముదునూరి ధనుంజయ వర్మ చేపల చెరువు వద్ద కూలి పని చేస్తుంటాడు బైదనాత్ జానీకి ప్రేమ వ్యవహారం, ఆర్థిక ఇబ్బందులతో చేపల చెరువు వద్ద ఉన్న వేప చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకి పాల్పడ్డాడు. అతడి తండ్రి మాన్ బాత్ జానీ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి-గండేపల్లి

ప్రేమ విఫలమై బి.టెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్ఐ శివనాగు తెలిపారు. పార్వతీపురం జిల్లా సాలూరుకు చెందిన జి.మనోజ్ (21) సూరంపాలెంలో ఒక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలో బిటెక్ సెకండియర్ చదువుతున్నాడు. ప్రేమ విషయంలో విఫలం కావడతో ఆదివారం హాస్టల్లో బెడ్‌షీట్, టవల్‌తో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మనోజ్ తల్లి అన్నపూర్ణ ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

వివాహిత అదశ్యంపై ఆమె తల్లి ఎర్రగోగిల పార్వతి సోమవారం సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రఘుదేవపురం గ్రామానికి చెందిన మేడిశెట్టి శివకృష్ణతో తన మూడో కుమార్తె రత్నకుమారిని ఇచ్చి వివాహం చేసినట్టు పార్వతి తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 17న భర్త శివకృష్ణ కొడుతున్నట్లు తన కుమార్తె రత్నకుమారి ఫోన్ చేసి చెప్పిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. విషయం అడగడానికి అల్లుడు శివకృష్ణకు ఫోన చేసినా స్పందించలేదన్నారు. చుట్టుపక్కల వారికి ఫోన్ చేసి అడుగగా తన కుమార్తె కనిపించట్లేదని తెలిసిందన్నారు. అప్పటి నుంచి బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ దొరకలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.

ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి -తాళ్లరేవు

మండలంలోని జాతీయ రహదారి 216పై సోమవారం రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బైపాస్‌లోని సూర్య ఆస్పత్రి ఎదురుగా రోడ్డు దాటుతున్న వ్యక్తిని కాకినాడ నుంచి వెళుతున్న ఆటో ఢీ కొట్టింది. గాయపడిన వ్యక్తిని అదే ఆటోలో తాళ్లరేవు సిహెచ్‌సికి తరలించారు.

వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక బ్యాంక్ కాలనీలో కిరాణా షాపు నడుపుతున్న వృద్ధురాలు బూరా లక్ష్మి మెడలో నుంచి గుర్తు తెలియని దుండగుడు 4.5 కాసుల బంగారు గొలుసు బలవంతంగా లాక్కుని పరారయ్యాడని పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి ఈ సంఘటన జరిగిందన్నారు. సామాన్లు కొనుక్కోవడానికి వచ్చినట్టు నటించి ఒకేసారి ఆమె మెడలో గొలుసు లాక్కుని పరారయ్యాడన్నారు. ఎస్ఐ వి.మౌనిక కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నగలు, వెండి వస్తువుల చోరీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరం గ్రామంలోని గ్రంథాలయం వీధిలో ఒక ఇంట్లో చోరీ జరిగింది. బంగారు నగలు, వెండి వస్తువులను గుర్తుతెలియని వక్తులు దొంగిలించారు. సిఐ టి.గణేష్ తెలిపిన వివరాల మేరకు వంకా బాలకృష్ణ, వంకా సాహిత్య భార్యాభర్తలు. వారు గ్రంథాలయం వీధిలో నివాసం ఉంటున్నారు. ఇంటి వద్ద పిల్లలకు ట్యూషన్ చెప్పుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం ఉదయం ఎప్పటి లానే పిల్లలను స్కూల్‌కు పంపింది. భర్త ఆఫీసుకు వెళ్లాడు. ఆ తరువాత ఇంటి తలుపులు గడియపెట్టి పైఅంతస్తులో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లింది. గంట తరువాత తిరిగి తను ఉంటున్న పోర్షన్‌కు వచ్చింది. ఇంట్లో బీరువా తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించింది. బీరువాలో ఉంచిన సుమారు ఐదున్నర కాసుల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు కనిపించలేదు. దొంగలు పడినట్టు గుర్తించింది. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటనా స్థలాన్ని సిఐ టి.గణేష్, ఎస్ఐ బి.హరిబాబు సిబ్బందితో కలిసి పరిశీలించారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని సిఐ తెలిపారు.

స్మార్ట్ కార్డులతో అక్రమాలకు చెక్

ప్రజాశక్తి - అమలాపురం

రేషన్ అక్రమాలకు చెక్ పెడుతూ అత్యంత పారదర్శకంగా పంపిణీ చేసేలా క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ కార్డులను ప్రభుత్వం రూపొందించిందని డిఆర్‌ఒ కొత్త మాధవి పౌరసరఫరాల సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలన అందించే దిశగా కీప్ పెర్ఫార్మన్స్ ఇండికేటర్ అన్నింటిని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించిందని అన్నారు. ఆ దిశగా ప్రతి శాఖ తమ తమ కార్యాలయ రికార్డులను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రతి శాఖకు ప్రత్యేక లాగిన్ ఇవ్వడం జరిగిందని, కావున ప్రతి శాఖ ఈ యొక్క అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకొని అత్యంత పారదర్శకంగా అప్లోడ్ చేయాల న్నారు. అదేవిధంగా క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ కార్డులు పంపిణీకి ఈ నెల 6 నుంచి సిద్ధం కా వాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలలో ఆశించిన పురోగతిని తీసుకుని రావాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్, పౌరస రఫరాల జిల్లా మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ సత్యానందరావు

మహిళా సాధికారితకు స్త్రీ శక్తి పథకం ప్రతీక

ప్రజాశక్తి - రావులపాలెం

స్త్రీ శక్తి పథకం మహిళా సాధికారతకు ప్రతీకగా నిలుస్తుందని ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం స్థానిక ఎంకెఆర్ ఫంక్షన్ హాల్లో స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. తొలుత ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు తొలిసారిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 30 సంవత్సరాలు గడవడంతో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక కుటుంబం ఉన్నత స్థితికి చేరిందంటే ఆ కుటుంబాన్ని తీర్చిదిద్దడంలో ముఖ్యపాత్ర పోషించేది మహిళలేనన్నారు. మహిళా శక్తి - ఉచిత బస్సు ప్రయాణం అనేది మహిళలకు ఆర్థిక, సామాజిక పురోగతి కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ పథకం అమలుకు ముందు ఎంతో మంది ఎన్నో రకాలుగా విమర్శించారని అన్నారు. అయితే వారందరి నోర్లు మూయించేలా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ స్త్రీ శక్తి పథకాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి అనంతకుమారి, కొత్తపల్లి వెంకట లక్ష్మి దుర్గారావు, దండంగి మమత, యల్లమెల్లి చంద్రకుమారి, ఆకుల రామకష్ణ, కెవి.సత్యనారాయణరెడ్డి, గుత్తుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - అంబాజీపేట

కాలువలో బాల్స్‌ను వదులుతున్న సిబ్బంది

మండలంలోని మాచవరం పరిధిలో సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి ఆధ్వర్యంలో సోమవారం మురుగు గుంటలలో ఆయిల్ బాల్స్‌ను వదిలారు. డిప్యూటీ ఎంపిడిఓ కె.శ్రీనివాస్ సందర్శించి మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని శానిటరీ సిబ్బందికి సూచించారు. సర్పంచ్ శాంతాకుమారి మాట్లాడుతూ దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కెవివి.సత్య నారాయణ, కోటయ్య, శానిటరీ మేస్త్రి పి.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్‌ఐసి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - రావులపాలెం

వారోత్సవాలను ప్రారంభిస్తున్న మేనేజర్ స్వామి

ఎల్‌ఐసి 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను స్థానిక ఎల్‌ఐసి బ్రాంచ్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎంఎస్.స్వామి ఆధ్వర్యంలో జరిగిన వారోత్సవాలను ఎల్‌ఐసి పాలసీదారు జి.తాతారావుతో జ్యోతి ప్రజ్వలన చేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ ఎంఎస్.స్వామి మాట్లాడుతూ ఎల్‌ఐసి 1956 సెప్టెంబర్ 1న కేవలం రూ.5 కోట్ల మూలధనంతో ప్రారంభమైందని అన్నారు. నాటి నుంచి దినదినాభివృద్ధి చెందుతూ నేడు ప్రపంచస్థాయిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. పాలసీల సేకరణ, మెచ్యూరిటీ చెల్లింపులు, డెత్ క్లైములు పరిష్కారంలో ఎల్‌ఐసి ఎల్లప్పుడూ ముందంజలో ఉందన్నారు. ఈ సందర్భంగా 3వ తేదీన స్కూల్ పిల్లలకు డ్రాయింగ్, క్విజ్ పోటీలు, 4వ తేదీన ఏజెంట్స్‌కు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ వారోత్సవాలు సెప్టెంబర్ 7వ తేదీ వరకు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఎల్‌ఐసి డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, ఏజెంట్లు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా ఆశ్రమంలో పుట్టినరోజు

ప్రజాశక్తి - రావులపాలెం

కేక్ కట్ చేస్తున్న అర్నవ్ రెడ్డి

సిఆర్‌సి రూపశిల్పి, విక్టరీ సంస్థల అధినేత డాక్టర్ గొలుగూరి వెంకట రెడ్డి మనవడు కర్రి ద్రైవిక్‌సూర్యవెంకట అర్నవ్ రెడ్డి పుట్టినరోజును మదర్ థెరిస్సా ఆశ్రమంలో సోమవారం నిర్వహించారు. ఊబలంక గ్రామంలోని మదర్ థెరిస్సా ఆశ్రమం ఫౌండర్ డాక్టర్ దిడ్ల కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో విద్యార్థులకు భోజనం, బిస్కెట్స్, స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిడి వెంకన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్ స్కిల్స్‌పై అవగహన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రతి విద్యార్థి సాంకేతిక నైపుణ్యాలతో పాటు సాఫ్ట్ స్కిల్స్‌పైనా అవగాహన పెంచుకోవాలని గెస్ట్ లెక్చర్ సయ్యద్ ఆలీనఖీ అబిద్ మాస్మాశహద్ది సూచించారు. సోమవారం స్థానిక డాక్టర్ ఎంజిఆర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభాకర్ అధ్యక్షతన 'ఎంపవరింగ్ ప్రొఫెషనల్ సాఫ్ట్ స్కిల్స్' అంశంపై అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా సాంకేతిక విద్యతో పాటు సాఫ్ట్ స్కిల్స్ మేళకువలతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకో వచ్చునన్నారు. సాఫ్ట్ స్కిల్స్‌తో వ్యాపార రంగంలో ఫలితాలను సాధించవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టిబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణ దాతలు కావాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రక్తదాతను అభినందిస్తున్న లీలాకృష్ణ

రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవాలని నీటి పారుదల శాఖ ఛైర్మన్, జనసేన మండపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వేగుళ్ల లీలాకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కృష్ణ దేవరాయ కాపు కల్యాణ మండపంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కర్రా దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడం ఒక అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్‌పర్సన్ ఓగూరి భాగ్యశ్రీ, నాయకులు చెల్లి అశోక్, గోలకోటి దొరబాబు, గుత్తుల సాయి, గుద్దటి జమ్మి, గోదాశి పుండరిషి, దాట్ల పృథ్వి, యలమంచిలి బాలరాజు పాల్గొన్నారు.

చింతలూరు పిఎసిఎస్ కార్యదర్శి సస్పెన్షన్

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చింతలూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యదర్శి జి.నాగరాజును ఆరు నెలల పాటు సస్పెండ్ చేస్తూ సహకార సంఘం పాలకవర్గం సోమవారం తీర్మానించింది. నాగరాజు కార్యదర్శిగా పనిచేస్తున్న కాలంలో నిధులు దుర్వినియోగం అయినట్లు విచారణలో ఉన్నతాధికారులు ధృవీకరించారు. ఈ మేరకు నిధులు దుర్వినియోగం చేసిన నాగరాజును ఆరు నెలలు పాటు సస్పెండ్ చేస్తూ సోమవారం పాలకవర్గం నిర్ణయం తీసుకున్నట్లు పాలకవర్గ అధ్యక్షుడు నల్లా వెంకన్న తెలిపారు. నిధులు వినియోగం చేసిన కార్యదర్శి నాగరాజు పై చర్యలు తీసుకోవాలని సహకార డిప్యూటీ రిజిస్టర్ ఉత్తర్వులు జారీ చేశారని ఆయన తెలిపారు. ఈ ఉత్తర్వులు జూన్ నెలలో సహకార సంఘానికి ఇచ్చారని, అయితే పాలకవర్గం నిర్ణయం మేరకు సిఇఒపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ రిజిస్టర్ సూచించారని అన్నారు. సహకార సంఘంలో దాదాపు రూ.కోటి వరకు నిధులు దుర్వినియోగం అయినట్లుగా నిర్ధారణ జరిగినట్లు ఆయన వివరించారు. దుర్వినియోగం అయిన నిధులు చెల్లించడానికి సిఇఒ నాగరాజు నిరాకరించడంతో సస్పెన్షన్ ఆర్డర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

104 ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హామీ

ప్రజాశక్తి - అమలాపురం

104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి ప్రజలకు మంచి సేవలు అందిస్తామని 104 రీజనల్ మేనేజర్ హిమజ హామీ ఇచ్చారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం తెలిపారు. 104 ఉద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యలను రీజనల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లామని సోమవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. పిఎఫ్, ఇఎస్‌ఐ ఉద్యోగులకు సక్రమంగా అమలు జరిగేలా చూస్తామని, వాహనాలకు మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారని అన్నారు.

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని వెలువలపల్లి గ్రామంలో సోమవారం కొత్తగా మంజూరు అయిన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ పాల్గొని మాట్లాడారు.

"సి" బుక్ పడిపోయినది

చింతపల్లి శ్రీనివాస్ ప్రసాద్‌కు సంబందించి కారు "సి"బుక్ నెం. **(PY04A9898)** జిరాక్స్ తీసుకొని వస్తుండగా ఒరిజినల్ మార్గం మధ్యలో పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రస్ నందు తెలపగలరు.

చింతపల్లి శ్రీనివాస్ ప్రసాద్
తండ్రి.నాగేశ్వరరావు.డో.నెం.3-4-011,
త్యాగరాయ వీధి, యానం, పిన్.533464
సెల్.9246696996

కాకినాడ 5వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No. 146/2024
Between :
ఇళ్ళ మురళీ మొహన్ ...వాది
మరియు
చీకట్ల అమ్మాజి ... ప్రతివాది
టు:
చీకట్ల అమ్మాజి,
W/o. సుబ్రమణ్యం, డోర్.నెం. 1-74,
శివాలయం వీధి, శివలా గ్రామం,
K.గంగవరం మండలం, కాకినాడ జిల్లా.
పై నెంబరు గల దావాలో ప్రతివాదికి ఎన్నిమార్లు కోర్టు సమన్లు పంపినను అవి వారిపై అమలు కావట్లేదు. కావున ప్రతివాదికి ఈ ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా, పై దావా **ది. 15-09-2025న** వాయిదావున్నది. ఆరోజు **ఉదయం 10 గం॥లకు** ప్రతివాది పై కోర్టు వారి ముందు హాజరై తమ అభ్యంతరము ఏమైన వున్నచో తెలియపర్చుకొనవచ్చును. లేనిచో దావా పరోక్షములో తీర్మానించుదురని తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఆర్డరు పై)
యస్.ఏజాజుద్దీన్, అడ్వకేట్
#20-4-27, మొహిద్దీన్ వీధి, కాకినాడ.
Cell: 94401 09900

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
I.A. No.970/2024 in ASSR No.3354/2024
Between:
Guthula Surya Nagamani ...Appellant/Defendant No.2
and
Bank of Baroda, a Banking company constituted under Banking Companies (Acquisition and Transfer of Undertakings) Act, 1980, having its Registered and Head Office at Mandvi Baroda, Gujarat and carrying on business among other places in India, and in particular at GGH Branch, Kakinada, rep. by its Branch Manager and others ...Respondents/Plaintiff
Respondent-3: Moka Rajan Babu, S/o. Moka Ramakrishna, H.No.109, Indiramma Colony, Rameswaram, H/o. Atchutapuratrayam, Pedapudi Mandal, Kakinada District.
పై నెంబరు అప్పీలు దాఖలు చేయుటలో 2 రోజులు ఆలస్యము అయినందున 3వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు అప్పీలు సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**09-09-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అప్పీలు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
గోగులపాటి రమేష్ చంద్ర
K.N.మహిపాల్
గోగులపాటి శశాంక్ మోహన్
అడ్వకేట్స్, డో.నెం.8-4-14, తిరుమలరావు వీధి గాంధీనగర్, కాకినాడ, సెల్: 9848032767

వేలం ప్రకటన
IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE : KAKINADA
E.P. 44 of 2025; in O.S. 408 of 2024
Between:
PADALA NAGI REDDY ..Decree Holder
and
MEDISETTI VENKATA SUBRAHMANYAM ...Judgement Debtor
పై నెంబరు అమలు గ్రంథములో JDr వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను, JDr తాలూకు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని వేలపు యిస్తిహార్లు షరతులకు లోబడి **ది. 12-09-2025 సం॥ తేదీన ఉదయం గం. 10-30 ని॥ల** లగాయతు పై కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడుకొనదలచినవారు వచ్చి సదరు వేలం పాట నందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై కోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేట్ గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.
Shedule: Erstwhile East Godavari District, presently Kakinada District, Previously Kakinada Sub-Registry, Present Sarpavaram Sub-Registry, Kakinada Rural Mandal, Sarpavaram Gram Panchayat, Sarpavaram Village Zeroithi dry Patta No.2464 in S.No.20,21,22,24 in four items an extent of Ac.13-54 cents in which 4th Item S.No.22 full extent of Ac.7-81 cents southern side an extent of Ac.3-84 cents in which house site an extent of 300 sq.yards or 250.83 sq.mts consists of thatched house bearing D.No.2-100 having assessment No.238 is within the following boundaries: **East:** 54'.03" ft or 16.53 Mts - House and site D.No. 2-101 of Medisetti Peda Sathiraju; **West:** 57'.00" ft or 17.37 Mts - Panchayat Road; **South:** 53'.00" ft or 16.15 mts - House and site belongs to Medisetti Satheyamma.; **North:** 44'.00" ft or 13.41 Mts - Panchayath Road.
Within the above boundaries the thatched house and site in an extent of 300 sq.yards or 250.83 sq.mts with all easement rights, water sources and common ways,etc.
ప్రస్తుతం ఖాళీ స్థలం

DHr Value	:	Rs. 30,00,000/-
Amina Value	:	Rs. 30,00,000/-
JDr Value	:	Not Given

VASUDHA SRINIVASU, B.Sc., B.L.Advocate
Flat - 4, Bharani Apartments, Kamaladevi St, Gandhi Nagar, KAKINADA.Cell : 98486 54030

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P.5/2022, O.S.259/2007
Between:-
గండి సత్యవతి ...DHr
మరియు
గుబ్బల లక్ష్మి సుహాసినీ కుమారి ...JDR
టు.
గుబ్బల లక్ష్మి సుహాసినీ కుమారి, భర్త. సత్యనారాయణ, 1-350/8, మునసుబుగారి వీధి, చీడిగ
పై నెంబరు E.P గ్రంథములో డిక్రిహోల్డరు తనకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం మీ తాలూకు ఆస్థిని వేలం వేయించమని కోరినందున సదరు వేలపు షరతులను నిర్ణయించుటకు గాను **ది.18-09-2025న ఉదయం10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ అభ్యంతరములను తెలియచేయవలెను. లేనియడల పై E.Pగ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి అనుమతితో)
రాజమండ్రి **బి.సూర్యనారాయణ**
30.08.2025 DHr తరపు అడ్వకేట్

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.A.606/2024, E.A.376/2022, E.P.72/2019, O.S.14/2007
Between:-
గంధం సత్తిరాజు (డైడ్)
గంధం వెంకయ్య నాయుడు ...పిటీషనర్లు
మరియు
ముత్తా వెంకట రత్నం (డైడ్)
ముత్తా అమ్మాజి వగైరాలు ...రెస్పాండెంట్లు
టు.
తోట దేవి భర్త.చంటి, 2-5,లక్కవరం, మలికిపురం మండలం, డా॥బి.ఆర్.ఎ.కోనసీమజిల్లా
పై నెంబరు E.P.72/2019 లో చనిపోయిన DHr యొక్క వారసులుగా ఇందలి 2వ పిటిషనరును చేర్చమని E.A.376/2022 దాఖలు చేయబడినది. సదరు E.A.376/2022 పెండింగ్‌గా యుండగా JDR అయిన ముత్తా వెంకటరత్నం గారు చనిపోగా వారి వారసులుగా మిమ్ములను, మీ సోదర సోదరాలు, తల్లిగారిని add చేయించమని E.A.606/2024 దాఖలు చేయబడినది. సదరు E.A.606/2024 విషయమై మీకు గల ఆక్షేపణలను **ది.10-09-2025** తేది ఉదయం **10.30ని॥లకు** పై కోర్టులో హాజరయి తెల్పుకోవలెను. లేనియెడల పై గ్రందములో మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి అనుమతితో)
రాజమండ్రి **బి.సూర్యనారాయణ**
30.08.2025 DHr తరపు అడ్వకేట్

మహారాజశ్రీ గౌరవ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
E.P.47/2017 in O.S.No.167/2014
Between:-
శ్రీ రామేశ్వర స్వామి వారి దేవస్థానం, గున్నేపల్లి అగ్రహారం, తరపున వారి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ... DHr
And
గోసంగి అయ్యప్ప ... JDR
నోటీసు ప్రకటన
ఈ పైనెంబరు E.P. నందు సదరు JDR పై శ్రీ కోర్టువారు **Or.21, R.66 CPC** నోటీసులు జారీ చేసినను తీసుకొనక JDR తిప్పివేయుచున్నారు. అందువలన శ్రీ కోర్టువారి ఉత్తర్వు మేరకు సదరు JDR పై నోటీసులు అమలు నిమిత్తం **ది.11-09-2025నకు** వాయిదా అయి ఉన్నది కావున సదరు JDR శ్రీకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఆక్షేపణలు ఉన్నచో **ఉ॥10.30 గం॥లకు** తెలియచేయవలెను. లేనిచో పరోక్షమున తీర్మానించబడును.
షెడ్యూలు ఆస్తి వివరం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాలో అంబాజీపేట సబ్ రిజిస్ట్రీలో చేరిన గున్నేపల్లి అగ్రహారం గ్రామం తాలూకా జిరాయితీ మెరక రి.సర్వే నెం 36/1లో 0.20 సెంట్లునకు హద్దులు.
తూర్పు : గోసంగి వెంకటరత్నం గారి భూమి
పడమర: పుంత
ఉత్తరం : కర్రా సుబ్బలక్ష్మి గారి భూమి
దక్షిణం : ముత్తాబత్తుల నరసింహామూర్తి గారి భూమి
కళా వెంకట్రావు
అడ్వకేట్,అమలాపురం
సెల్.9440147955

గ్రామాల అభివృద్ధికి కృషి: ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పింఛన్ సొమ్మును అందిస్తున్న ఎంఎల్‌ఎ ఆనందరావు

నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. సోమవారం విలసవిల్లిలో రూ.10 లక్షలతో నిర్మించనున్న చేనేత సహకార సొసైటీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. సర్పంచ్ సలాది ఊర్మిళదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలో నెలకున్న పలు సమస్యలను ఎంఎల్‌ఎ ఆనందరావు దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో కొత్తగా మంజూరైన వితంతు పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, ఆక్వా కల్చర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, డిసిఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, ఎఎంసి ఛైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సహకార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

సమావేశంలో మాట్లాడుతున్న డి.రాంబాబు

సహకార బ్యాంకింగ్ వ్యవస్థను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సబ్ డివిజనల్ సహకార అధికారి డి.రాంబాబు సూచించారు. సోమవారం స్థానిక బొబ్బా చినవీరన్న సహకార సంఘం అధ్యక్షుడు వంటిపల్లి సతీష్‌కుమార్ అధ్యక్షతన సహకార వ్యవస్థలో కంప్యూటరైజేషన్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార రంగంలో కేవలం వ్యవసాయరంగానికి సంబంధించిన సేవలనే కాకుండా బ్యాంకింగ్, తదితర సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. వీటిని రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఈ సదస్సులో పాలకవర్గ సభ్యులు రామానుజుల ప్రకాష్, గుడాల నాగవెంకట్రావు, డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ ఐఎస్‌డి.ప్రసాద్, సూపర్‌వైజర్ వి.ప్రదీప్, సహకార సంఘం సిఇఒ బొబ్బా రామసుబ్రహ్మణ్యం, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఎసిబి దాడి

ప్రజాశక్తి - ఆలమూరు

ఎసిబికి చెందిన సబ్ రిజిష్ట్రార్, డ్రైవర్

స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంపై సోమవారం ఎసిబి అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఒక రిజిస్ట్రేషన్ నిమిత్తం రూ.28 వేలు లంచం తీసుకుంటున్న సబ్ రిజిస్ట్రార్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఎసిబి డిఎస్‌పి ఎం.కిషోర్ కుమార్ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని బడుగువానిలంకకు చెందిన గట్టి సుబ్రమణ్యం తన కుమారునికి గిఫ్ట్ డీడ్ రాయాలని లేఖరి ముప్పిరి వెర్రియ్య ద్వారా సబ్ రిజిస్ట్రార్ సరోజినీకుమారీని సంప్రదించారు. ఇందుకు ఆమె లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలోనే రిజిస్ట్రేషన్ అనంతరం సబ్ రిజిస్టర్ కారు డ్రైవర్‌కి ఫిర్యాదు దారు లంచం సొమ్ము రూ.28 వేలు ఇస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే కార్యాలయంలో లెక్కల్లో లేని నగదు రూ.35 వేలను సీజ్ చేసి, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎసిబి సిఐలు వాస్తు కృష్ణభాస్కరరావు, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సోమవారం అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. దాతల సాయంతో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా టిడిపి నేత పాలచర్ల నాగేంద్ర చౌదరి సాయంతో చేపట్టిన అన్నదానంలో ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ పాల్గొని పేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్. అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, కందుల చిట్టిబాబు, కుంచె రాజా పాల్గొన్నారు.

వరద పరిస్థితిని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ శ్రీకర్

తోకలంక కాజ్‌వేను సందర్శించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి - రావులపాలెం

వరద ప్రభావిత ప్రాంతమైన తోకలంక కాజ్వేను ఆర్‌డిఒ శ్రీకర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడారు. అత్యవసర పరిస్థితి తప్ప ప్రయాణాలు చేయరాదని సూచించారు. స్థానిక ప్రజలు, రైతులు అవసారాలు నిమిత్తం బోట్లు ఏర్పాటు చేయడం జరుగిందన్నారు. లంక గ్రామాల విద్యార్థులు వరద తగ్గుముఖం పట్టేవరకు స్కూలుకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. కాజ్వే వద్ద సిబ్బందిని నియమించి తగుసూచనలు చేశారు. ఈ పర్యటనలో తహశీల్దార్ బిఎం.ముక్తేశ్వరావు పాల్గొన్నారు.

ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా శిరిగినీడి

ప్రజాశక్తి - అంబాజీపేట

ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ స్టేట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. సోమవారం ఈ మేరకు నియామక ఉత్తర్వులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. శిరిగినీడి నియామకం పట్ల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.